JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 11-03-2026
Medchal - Malkajgiri | Wednesday 11-03-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 284
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 284 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com

హైదరాబాద్ చేరుకున్న నూతన గవర్నర్ శుక్లా

- తెలంగాణ నూతన గవర్నర్ గా ప్రమాణ స్వీకారం?
- ఈ నెల 16న అసెంబ్లీలో నూతన గవర్నర్ తొలి ప్రసంగం

జయభేరి, హైదరాబాద్, మార్చి 10 :

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన శివప్రతాప్ శుక్లా హైదరాబాద్ కు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్ దంపతులకుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేపట్టిన గవర్నర్ల బదిలీల్లో భాగంగా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివప్రతాప్ శుక్లాను తెలంగాణకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ అయ్యారు.

...మిగతాది 2 లో

ఒక్క సెలెక్ట్ కమిటీ లేదు

స్టాండింగ్ కమిటీ లేదు.. పిటిషన్స్ కమిటీ లేదు

శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అబద్ధాలను, అసత్యాలను పచ్చిగా మాట్లాడుతూ అంకెలను తారుమారు చేస్తూ శాసనసభ సమావేశాలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నది. ఆరు గ్యారెంటీలకు మొదటి క్యాబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ రెండున్నర సంవత్సరాల తర్వాత కూడా చట్టబద్ధత పక్కన పెట్టి కనీసం అమలు కూడా చేయడం లేదు.

- మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జయభేరి, హైదరాబాద్ :

గండిపేటలోని గోల్కొండ రిసార్ట్లో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఓరియంటేషన్ సమావేశం ముగిసిన తరువాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈసారి కాంగ్రెస్ పెడుతున్న బడ్జెట్ మూడవ బడ్జెట్. ఈసారి బడ్జెట్ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇప్పటికే సగం ప్రభుత్వ పదవీ కాలం అయిపోయింది. హామీల అమలులో ప్రజలు ఇచ్చిన వ్యవధి అయిపోయింది. వారి హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టేందుకు ఈ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన ఈరోజు సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాల పైన ఈ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైన చర్చించాం. మా పార్టీ సీనియర్ నేతలు మధుసూదనాచారి, బండ ప్రకాష్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా అసెంబ్లీలో

...మిగతాది 2 లో

మెగాస్టార్ చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ జాతీయ పురస్కారం

- అభిమానుల సందడి

జయభేరి, రుద్రవరం :

మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ అవార్డు దక్కడం అభిమానులకు ఎంతో ఆనందదాయకమని చిరు ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలమూరు గోవిందరెడ్డి అన్నారు . మంగళవారం ఆలమూరు గ్రామంలో మిత్రమా సేవాసమితి ఆధ్వర్యంలో చిరు అభిమానుల సమక్షంలో జరిగిన ఆనందోత్సవ కార్యక్రమంలో భాగంగా గోవింద రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తన సొంత నిధులతో సమాజ సేవ చేయాలనే సంకల్పంతో నేత్రదానం రక్తదానం విద్యాదానం లాంటి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . అలాగే వారు నమ్ముకున్న సినీ రంగానికి చేసినటువంటి కృషిని గుర్తించి 2025 సంవత్సరానికి గాను గౌరవపదమైన ఎన్టీఆర్ నేషనల్ అవార్డు ఇవ్వడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మెగా ఫ్యామిలీ అభిమానులందరి తరుపున మనస్ఫూర్తిగా మెగాస్టార్ చిరంజీవికి అభినందనలు తెలియజేస్తున్నాము అన్నారు.

హోటళ్లు బంద్

- దేశవ్యాప్తంగా గ్యాస్ కష్టాలు
- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత
- వాణిజ్య సిలిండర్ల ధరలు విపరీతంగా పెరిగాయి
- సిలిండర్లు అందుబాటులో లేకపోతే తమ హోటళ్ల ను మూసివేయాల్సి రావచ్చని హోటల్ యజమానులు విచారం వ్యక్తం
- ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టించింది

జయభేరి, హైదరాబాద్, మార్చి 10 :

దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, పలు ప్రధాన నగరాల్లో కమర్షియల్ LPG సిలిండర్ల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు పెద్దఎత్తున కమర్షియల్ గ్యాస్ సిలిండర్లపై ఆధారపడటం వల్ల ఈ కొరత ప్రభావం వ్యాపార రంగంపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఐటీ రాజధాని బెంగళూరులోని హోటళ్లు తీవ్ర ఎల్పిజి సిలిండర్ల కొరతను ఎదుర్కొంటున్నాయి. వాణిజ్య సిలిండర్ల ధరలు విపరీతంగా పెరిగాయి. వాటి లభ్యత పూర్తిగా పడిపోయింది. ఫలితంగా, ప్రతిష్టాత్మక త్రీస్టార్ హోటళ్లు వంట కోసం సాంప్రదాయ కలపను ఆశ్రయించాయి. బెంగళూరులోని వేలాది హోటళ్లకు ప్రతిరోజూ ఐదు నుండి పది వాణిజ్య సిలిండర్లు అవసరం. అయితే, సరఫరా లేకపోవడం వల్ల, చాలా హోటళ్లు ఇప్పటికే నిల్వ చేసిన సిలిండర్లను ఉపయోగించాయి. సమీప భవిష్యత్తులో సిలిండర్లు అందుబాటులో లేకపోతే తమ హోటళ్లను మూసివేయాల్సి రావచ్చని హోటల్ యజమానులు విచారం వ్యక్తం చేశారు. అతిథులకు సేవ చేయడానికి కట్టెల పొయ్యిలను చివరి ప్రయత్నంగా ఉపయోగిస్తున్నారు.అటు

...మిగతాది 2 లో

'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ

- త్వరలో టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్
- వచ్చే 10 ఏళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులే లక్ష్యం
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు అధికారుల ప్రతిపాదన

జయభేరి, అమరావతి, మార్చి 10 :

రాష్ట్రాన్ని 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. ఇందుకు రాష్ట్రంలో బీచ్ సాండ్ వంటి మినరల్స్‌ను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం గనుల శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ (APTSMM)' రూపకల్పన, పెట్టుబడులు, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ మిషన్ ద్వారా భారీగా పెట్టుబడులు ఆకట్టుకోవడంతో పాటు

...మిగతాది 2 లో

లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

2 లో

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 10 :

భారత పార్లమెంటరీ చరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం అయింది. లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మంగళవారం సభ దద్దరిల్లింది. కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని అధికారికంగా సభలో ప్రవేశ పెట్టగా.. దీనిపై చర్చకు సభాపతి సుముఖత వ్యక్తం చేశారు. ఏకంగా 10 గంటల పాటు సుదీర్ఘ చర్చకు సమయం కేటాయించడంతో ..

2 లో

ఏటీఎంలలో చిన్న నోట్లను కూడా విత్ డ్రా

- ఇక నుంచి రూ.10, రూ.20, రూ.50 నోట్లు కూడా విత్ డ్రా

జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 10 :

చిన్న విలువ నగదు డిమాండ్‌ను నోట్లు, నాణేల కలయిక ద్వారా తీర్చవచ్చని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రకటించింది.

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ చేరుకున్న నూతన గవర్నర్ శుక్లా

ఈ నెల 16న అసెంబ్లీలో నూతన గవర్నర్ తొలి ప్రసంగం: నేడు బుధవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ చేతుల మీదుగా కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు లోక్ భవన్‌లో జరుగుతున్నాయి. రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి నూతన గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన తొలి ప్రసంగం చేయనున్నారు. ఆరోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శివప్రతాప్ శుక్లా బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ కాలం పని చేశారు. యూపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2019 వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. ఫిబ్రవరి 2023 నుంచి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

ఒక్క సెలెక్ట్ కమిటీ లేదు

ఏ కమిటీలను వేయడం లేదని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని మా పార్టీ నుంచి ద్రోహం చేసి పోయిన వ్యక్తికి ఇచ్చారు. ఒక్క సెలెక్ట్ కమిటీ లేదు, స్టాండింగ్ కమిటీ లేదు, పిటిషన్స్ కమిటీ లేదు. ఇలా డెప్యూటీ స్పీకర్ కూడా శాసనసభలో లేరు. కేవలం అనివార్యంగా శాసనసభ సమావేశాలను నడిపించాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం బలవంతంగా నడిపిస్తున్నది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ బుల్డోజర్లను పంపి ఇళ్లను కూలగొడుతున్న తీరుగానే శాసనసభలోనూ మందబలంతో బుల్డోజర్ టాక్టిక్స్ ప్రయోగిస్తున్నది. శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అబద్ధాలను, అసత్యాలను పచ్చిగా మాట్లాడుతూ అంకెలను తారుమారు చేస్తూ శాసనసభ సమావేశాలను తూతూమంత్రంగా నిర్వహిస్తున్నది. ఆరు గ్యారెంటీలకు మొదటి క్యాబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ రెండున్నర సంవత్సరాల తర్వాత కూడా చట్టబద్ధత పక్కన పెట్టి కనీసం అమలు కూడా చేయడం లేదు. అందుకే ఈ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును మా పార్టీ తరపున తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం. మేము పెట్టే ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని మేము కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు ఇస్తామని చెప్తున్న రేవంత్ రెడ్డి రైతన్నలకు ఇవ్వాల్సిన రైతు బంధును మాత్రం పక్కన పెట్టాడు. ఖమ్మంలో ప్రభుత్వ దాష్టీకం వల్ల ఇళ్లు కోల్పోయిన ఖమ్మం వెలుగుమట్ల తరపున, మూసీ బాధితుల తరపున, పేద దళిత, గిరిజన ప్రజల కోసం ఈ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ పైన ప్రభుత్వాన్ని నిలదీస్తాం. అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న అంకెల గారడీని, లేని అప్పులను ఉన్నవిగా చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధాలను అంకెలతో సహా ఎండగట్టాలని ఈరోజు జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ

వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం అన్నారు. ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతంగా నిలుస్తుందన్నారు. ఈ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు, 40,000 ఉద్యోగాల సాధనే లక్ష్యం కావాలన్నారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్రం, మిగిలిన రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, వాల్యూ ఎడిషన్ పైనా మరింత అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. వనరుల సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ఏటీఎంలలో చిన్న నోట్లను కూడా విత్ డ్రా

ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి కీలక ప్రకటన చేశారు. ఏటీఎంల ద్వారా చిన్న కరెన్సీ నోట్ల విత్ డ్రాపై ప్రకటన చేశారు. ఏటీఎంలలో ప్రస్తుతం రూ.500, రూ.200, రూ.100 నోట్లు వస్తున్నాయి. అన్నింటికంటే రూ.500 నోట్లు ఎక్కువగా వస్తున్నాయి. అయితే పెద్ద నోట్లను మాత్రమే ఏటీఎం నుంచి విత్ డ్రా చేసుకునే వెసులుబాటు ఉండగా.. చిన్న నోట్లను ఉపసంహరించుకునే సదుపాయం ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే త్వరలో ఏటీఎం నుంచి రూ.10, రూ.20, రూ.50 లాంటి చిన్న నోట్లను కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా సాంప్రదాయ ఏటీఎంల నుంచి చిన్న విలువ కలిగిన నోట్లను పంపిణీ చేసే కార్యక్రమం మొదలైందని రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రూ.10, రూ.20, రూ.50 చిన్న విలువ కలిగిన నోట్లు ఇప్పటికే తగినంత సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.500, రూ.100, రూ.200 నోట్లు ఏటీఎంల నుంచి ఎక్కువగా వస్తున్నాయి. వీటి ద్వారా ఏదైనా కొనుగోలు చేయాలంటే చిల్లర సమస్య ఏర్పడుతుంది. ఇక ప్రజలు ఆన్‌లైన్‌లో ఎక్కువగా చెల్లింపులు చేయడం వల్ల చిన్న నోట్ల కొరత ఏర్పడుతుంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు ఏటీఎంల నుంచి చిన్న నోట్లను కూడా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చిల్లర సమస్యను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రత్యేక చిన్న విలువ డిస్పెన్సర్లు పరీక్షించబడుతున్నాయని, ఇవి ప్రజలు నేరుగా చిన్న కరెన్సీ నోట్లను విత్ డ్రా చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. ప్రజలను ఏటీఎంల నుంచి ఈ విధానంలో చిల్లర పొందగలుగుతారని పేర్కొన్నారు.

ఎన్ని నోట్లు ఉన్నాయంటే..?

చిన్న కరెన్సీ నోట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే దానిపై కేంద్ర ప్రభుత్వ రాజ్యసభలో వివరాలు వెల్లడించింది. ఫిబ్రవరి 26 వరకు కేంద్ర బ్యాంకు రూ.439.4 కోట్ల విలువైన రూ.10 నోట్లు సరఫరా చేయగా.. రూ.193.7 కోట్ల రూ.20 నోట్లు, రూ.130 కోట్ల రూ.50 నోట్లు సరఫరా చేసినట్లు తెలిపింద. ఇక గత ఆర్థిక సంవత్సరంలో రూ.180 కోట్ల రూ.10 నోట్లు, రూ.150 కోట్ల రూ.20 నోట్లు సరఫరా చేయగా.. ఇక రూ.300 కోట్ల రూ.50 నోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంపిణీ చేసినట్లు స్పష్టం చేసింది. వివిధ విలువల కరెన్సీలకు ఉన్న డిమాండ్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని, ఎన్ని నోట్లను ముద్రించాలో సిఫార్సు చేస్తుందని పేర్కొంది.

మైసమ్మగూడ హాస్టల్‌లో కానిస్టేబుల్ వీరంగం

- గదుల్లోకి దూరి విద్యార్థులపై లాఠీఛార్జ్

✍ జయభేరి, హైదరాబాద్, మార్చ్ 10 :

హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైసమ్మగూడలో అర్ధరాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఒక ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు మద్యం సేవించి సెక్యూరిటీ గార్డుతో గొడవకు దిగడమే ఈ వివాదానికి దారితీసింది. అయితే ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే క్రమంలో విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారు. హాస్టల్ గదుల్లోకి చొరబడి, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడమే కాకుండా వారిని రాయలేని విధంగా బూతులు తిట్టాడు. ఇక తమపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, కనీసం వివరణ ఇచ్చుకునే అవకాశం కూడా ఇవ్వలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దాడికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విద్యార్థి లోకం భగ్గుమంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే తాము జోక్యం చేసుకున్నామని, విద్యార్థుల ప్రవర్తన వల్లే బలాన్ని ప్రయోగించాల్సి వచ్చిందని పోలీసులు చెప్తున్నప్పటికీ, గదుల్లోకి దూరి కొట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పదేళ్లలో 61 యుద్ధాలు.. ముగింపు ఎప్పుడు

భారత ప్రధాని నరేంద్రమోదీ నాలుగేళ్ల క్రితం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఒక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులతో మాట్లాడి ఇది యుద్ధాల యుగం కాదని తెలిపారు. మోదీ ఈ మాట అన్నప్పటికీ ఆయన అంచనా తప్పింది. 2016 నుంచి 2026 మార్చి వరకు చూసినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు జరిగాయి. అంతర్జాతీయంగా యుద్ధాలను అధ్యయనం చేసే సంస్థ 78 దేశాలు పదేళ్లలో యుద్ధాలు చేశాయి. ఈ 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయి. ఇందులో ప్రభుత్వాలు ఉన్నాయి. ఉగ్రవాద సంస్థలు ఉన్నాయి. స్వతంత్రం కోసం పోరాడే సంస్థల ఉన్నాయి.2016-2026లో 61 యుద్ధాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వాలు, ఉగ్రవాద గుండాలు, విముక్తి సంస్థలు పాల్గొన్నాయి. యూరప్‌లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మ్యాపులు మార్చింది. యూరప్‌లో ఉద్రిక్తత కొనసాగుతోంది. మాజీ రష్యా ప్రాంతం అజర్‌బైజాన్, ఉక్రెయిన్‌లో, గల్ఫ్‌లో 1948 నుంచి అనేక దేశాలు యుద్ధాల్లో ఉన్నాయి. ఆఫ్రికాలో, ఆసియాలో యుద్ధాలు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల యుద్ధాలు, అంతర్గత తిరుగుబాట్లు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం 2022, ఫిబ్రవరిలో మొదలైంది. 1948లో ముగిసిన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అతిపెద్ద యుద్ధం ఇదే. మ్యాపును మార్చే యుద్ధంగా చెప్పవచ్చు. 1990-91లో సోవియన్ యూనియన్ పతనం అయిన తర్వాత యూరప్ జాగ్రఫీ మారింది. ఇప్పుడు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఆర్థిక నష్టం, జన నష్టం, సంపద నష్టం విపరీతంగా జరిగింది. ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగడమే ఇందుకు కారణం.ఇజ్రాయెల్ 2023 అక్టోబర్‌లో హమాస్‌కు చెందిన ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి అనేక మందిని ఊచకోత కోశారు. దీంతో ఇజ్రాయెల్ గాజాపై దాడిచేసింది. ఇది రెండేళ్లు కొనసాగింది. ఆ తర్వాత లెబనాన్, హెజ్‌బొల్లాపై దాడి చేసింది. ఉగ్రవాద నాయకులను హతమార్చింది. ఇరాన్‌పైన కూడా 2025లో 12 రోజులు దాడి చేసింది. ఇదంతా గల్ఫ్‌లో ఉద్రిక్తలను తెలియజేస్తుంది. ఇక హూతీ రెబల్స్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా, అనుకూలంగా యూఏఈ కొట్టుకుంటున్నాయి. 2016 నుండి 2026 మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.: రష్యాఉక్రెయిన్, ఇజ్రాయెల్‌హమాస్ సంఘర్షణలు ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించాయి. రష్యాఉక్రెయిన్ యుద్ధం నాటో దేశాలకు విస్తరించి, అణ్వస్త్ర దాడులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత్ చైనా (డోక్లాం, గల్వాన్) వంటి సరిహద్దు ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ ఆయుధాలతో పాటు, సైబర్ దాడులు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు (Propaganda) కూడా ఈ యుగంలో భాగమయ్యాయిఇక సిరియా అంతర్యుద్ధం మొదట్లో తర్వాత టర్కీ సహకారంతో యుద్ధం చేస్తోంది. అమెరికా టర్కీ అనుకూల సున్నీ ప్రభుత్వం ఏర్పడేలా చేసింది. ఇజ్రాయెల్ దక్షణ సిరియాపై దాడి చేసింది. ఇక భారత్‌లో 2017లో డోక్లాం, 2020లో గల్వాన్ సంఘటన జరిగాయి. ఇవి పెద్ద యుద్ధాలు కాకపోయినా ఏళ్లపాటు సైన్యం మోహరించాల్సి వచ్చింది. 2025లో ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. పాకిస్తాన్ శరణు వేడుకోవడంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను హోల్డ్‌లో పెట్టింది. 2025లో ఆఫ్గానిస్తాన్, పాకిస్తాన్‌కు యుద్ధం జరిగింది. ఈ ఏడాది కూడా యుద్ధం కొనసాగుతోంది.ఆఫ్రికాలోనూ సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, ఇథియోపియా, కాంగోలోనూ యుద్ధాలు జరుగుతున్నాయి. నార్త్ కొరియా, సౌత్ కొరియా, కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య యుద్ధాలు సాధారణం అయ్యాయి. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య యుద్ధం జరిగింది. యుద్ధరంగంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడే సైనికులు తీవ్రమైన శారీరిక, మానసిక అనుభవాలను ఎదుర్కొంటారు. మరణించిన వారి జీవితం అంతటితో సమసిపోయినా వారి కుటుంబాలకు అది చిరకాల బాధాకారణమౌతుంది. గాయపడినవారు మానసికంగాను, శారీరికంగాను, ఒకోమారు జీవితాంతం, అనేక వైకల్యాలతో బ్రతుకు గడపవలసి వస్తుందిజన నష్టంతో పాటు ఆస్తి నష్టం, ఆర్థిక వ్యవస్థ గందరగోళం, మానసిక వత్తిడులు సామాన్య జనానీకంపై ప్రగాఢమైన ప్రభావం కలిగి ఉంటాయి. నేరము, శిక్ష, ద్వేషం, జాతి వైరం, తెగింపు వంటి భావాలు సమాజాన్ని చాలాకాలం అంటిపెట్టుకొని ఉంటాయి.సమాజం ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. కోలుకోవడానికి సంవత్సరాలు లేదా దశాబ్దాలు పట్టవచ్చును. దేశ వనరులు చాలావరకు ప్రగతి నుండి సైనిక అవసరాలకు కేటాయింపబడవచ్చును.దేశంలో నెలకొన్న సంక్షోభం వల్ల, జనంలో రేకెత్తిన తీవ్ర భావాల వల్ల ప్రజలను రెచ్చ కొట్టే నాయకులు అధికారాన్ని హస్తగతం చేసుకొనే అవకాశం ఎక్కువవుతుంది. అణ్వాయుధాలు, రసాయనిక ఆయుధాలు, మందు పాతరలు వంటి వాటి వినియోగాల వల్ల ఆరోగ్యం, జీవనం అస్తవ్యస్తం కావచ్చును.2022లో యుద్ధం జరిగినప్పుడు అజర్‌బైజాన్ ఆధిపత్యం కనబర్చింది. 2023లో జరిగిన యుద్ధంలో 1.5 లక్షల మంది ఆర్మేనియాకు వెళ్లారు.మొత్తంగా 2016 నుంచి 2026 వరకు 61 యుద్ధాలు జరిగాయి. దీంతో మోదీ చేసిన ప్రకటన తప్పు అనిపిస్తుంది. భారత్ యుద్ధానికి సర్వదా సన్నద్ధంగా ఉంది. అందుకే గల్వాన్‌లో చైనాను, డోక్లాంలో చైనాను నిలువరించింది. మోదీకి ఏమాట చెప్పినా ఒక్కటి వాస్తవం. ప్రపంచంలో శాంతి కావాలంటే శక్తి ఉండాలి శస్త్రం కావాలి.

కవిత అరెస్టు

- జాగృతి అధ్యక్షురాలు కవితపై కేసు నమోదు

✍ జయభేరి, ఖమ్మం :

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు మంగళవారం ఉదయం అరెస్ట్ చేసారు. ఖమ్మం అంబేద్కర్ భవన్ లో వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా సోమవారం రాత్రి డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ తో కలిసి ఆమె నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించినందుకు కవితతో పాటు మరో 33 మందిపై కేసు నమోదు చేశారు. దాంతో పోలీసులు మంగళవారం ఉదయం కవిత, విశారదన్ తో పాటు నిరాహార దీక్ష చేపట్టిన వారిని అరెస్ట్ చేసారు. కవితతో పాటు దీక్ష చేస్తున్న వారిని హైదరాబాద్ రోడ్డులో తరలించారు.

హోటళ్లు బంద్

మహారాష్ట్ర రాజధాని ముంబాయ్లోనూ ఈ సమస్య తీవ్రంగా మారింది. అక్కడ కమర్షియల్ LPG సిలిండర్లు సరిపడా అందుబాటులో లేకపోవడంతో సుమారు 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడినట్లు హోటల్ అసోసియేషన్ వెల్లడించింది. గ్యాస్ సరఫరా సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే మరికొన్ని రోజుల్లో పరిస్థితి మరింత విషమించి, నగరంలో సగానికి పైగా హోటళ్లు మూసివేయాల్సిన పరిస్థితి రావచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హోటల్ యజమానుల ప్రకారం, గత కొన్ని రోజులుగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా ఆలస్యంగా జరుగుతోందని అంటున్నారు.. డిస్ట్రిబ్యూటర్ల వద్ద కూడా నిల్వలు పరిమితంగా ఉండటంతో హోటళ్లకు అవసరమైనంత గ్యాస్ అందడం లేదని చెబుతున్నారు.. దీంతో చాలా చిన్న, మధ్య తరహా రెస్టారెంట్లు తమ కార్యకలాపాలను కొనసాగించలేక తాత్కాలికంగా మూసివేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య ముంబాయ్కే పరిమితం కాకుండా ఇతర ప్రధాన నగరాలకు కూడా విస్తరిస్తోందని తెలిసింది.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కొన్ని రెస్టారెంట్లు గ్యాస్ కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఇక, హైదరాబాద్లో కూడా ఇదే పరిస్థితి కొంత మేర కనిపిస్తోంది. నగరంలోని కొన్ని రెస్టారెంట్లు, చిన్న హోటళ్లు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేక తాత్కాలికంగా కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమానులు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రయత్నిస్తున్నప్పటికీ, కమర్షియల్ గ్యాస్ లేకపోతే పూర్తి స్థాయిలో సేవలు అందించడం కష్టమని అంటున్నారు.ఇదిలా ఉంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని స్పష్టం చేస్తోంది. సరఫరా వ్యవస్థలో తాత్కాలిక సమస్యలు లేదా రవాణా ఆలస్యాల వల్ల కొన్నిచోట్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడి ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు ఆయిల్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. కాగా, హోటల్, రెస్టారెంట్ రంగానికి చెందిన వ్యాపారులు ప్రభుత్వాన్ని వెంటనే జోక్యం చేసుకుని గ్యాస్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని కోరుతున్నారు

ఎల్పీజీకి కష్టాలు...

ప్రస్తుతం ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టించింది. యుద్ధ నీడలో ముడి చమురు, వాయువు రవాణాకు కీలకమైన మార్గం అయిన 'హోర్ముజ్ జలసంధి' మూసివేశారు. ఇది ప్రపంచ సరఫరా గొలుసును దెబ్బతీసింది. ఇది భారతదేశాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. దీంతో దేశంలో LPG, సహజ వాయువు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనే భయాలు చుట్టుముడుతున్నాయి. ఇప్పటికే ముంబైతోపాటు హైదరాబాద్ వంటి అనేక నగరాల్లో గ్యాస్ సిలిండర్ల కొరత ఉంది. అటువంటి పరిస్థితిలో పరిమిత, సరైన పద్ధతిలో గ్యాస్ను ఉపయోగించడం మాత్రమే మిగిలి ఉన్న ఏకైక ఎంపిక.తెరిచి ఉన్న పాత్రలో వంట చేయడం వల్ల వేడి విడుదల అవుతుంది. ఆహారం వండడానికి ఎక్కువ సమయం పడుతుంది. అదే పాత్రను మూతతో కప్పడం వల్ల ఆవిరి కారణంగా ఆహారం వేగంగా ఉడకడానికి సహాయపడుతుంది. దీని వల్ల దాదాపు 20 నుండి 25 శాతం గ్యాస్ ఆదా అవుతుంది. పప్పులు, బియ్యం, కూరగాయలు వండడానికి ప్రెషర్ కుక్కర్ ఉత్తమ ఎంపిక. సాధారణ పాత్రలో కంటే కుక్కర్లో ఆహారం వేగంగా ఉడుకుతుంది. ఇది సమయం, గ్యాస్ను ఆదా చేస్తుంది. గ్యాస్ వెలిగించిన తర్వాత వంట పదార్థాల కోసం వెతకడం లేదా కూరగాయలు కోయడం మానుకోవాలి. గ్యాస్ దగ్గరకు వెళ్లే ముందు కూరగాయలను సిద్ధం చేసుకోవాలి. ఈ సన్నాహాలు చేసిన తర్వాత గ్యాస్ వెలిగించండి. గ్యాస్ వాడేటప్పుడు దాని మంటను తక్కువగా ఉంచండి. ఇలా చేయడం వల్ల పాత్ర వెలుపల పెద్ద మంట వెళుతుంది. ఇది వేడిని వృధా చేస్తుంది. ఎల్లప్పుడూ మీడియం లేదా తక్కువ వేడి మీద ఉడికించాలి. ఇది ఆహారాన్ని సరిగ్గా ఉడికిస్తుంది. గ్యాస్ వృధా చేయదు. గ్యాస్ జ్వాల నీలం రంగులో కాకుండా పసుపు లేదా ఎరుపు రంగులో ఉంటే బర్నర్లో చెత్త చిక్కుకుపోయిందని అర్థం. బర్నర్ను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం వల్ల గ్యాస్ సజావుగా ప్రవహించడంలో సహాయపడుతుంది.

లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

దేశవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠ నెలకొంది.స్పీకర్ పట్ల విపక్షాలు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తగిన సమయం, అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే విపక్షాలకు చెందిన ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం నిరంకుశ చర్యని వారు అభివర్ణించారు. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ మేరకు 118 మంది ఎంపీల సంతకాలతో కూడిన నోటీసును విపక్షాలు స్పీకర్ కార్యాలయానికి సమర్పించాయి.సాధారణంగా స్పీకర్పైనే అవిశ్వాస తీర్మానం ఉన్నప్పుడు.. ఆయన సభను నడిపేందుకు అనర్హులు అవుతారు. దీంతో విపక్షాల విన్నపం మేరకు సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్ను ప్రత్యేక సభాపతిగా నియమించారు. ఆయన సారథ్యంలోనే ప్రస్తుతం సభ్యుల మధ్య వాడివేడి చర్చ కొనసాగింది.చర్చ ముగిసిన తర్వాత సభలో ఓటింగ్ నిర్వహించనున్నారు. తీర్మానం నెగ్గాలంటే సాధారణ మెజార్టీ అంటే 272 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీజేపీ కూటమికి 293 మంది ఎంపీల మద్దతు ఉంది. కాంగ్రెస్, ఇతర పక్షాలకు కలిపి 238 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. సంఖ్యల పరంగా చూస్తే విపక్షాల తీర్మానం వీగిపోయే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే స్పీకర్ పని తీరును దేశం దృష్టికి తీసుకెళ్లడంలో తాము విజయం సాధించామని విపక్షాలు భావిస్తున్నాయి.

ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి.. ప్రగతి వైపు అడుగులు

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజా ప్రభుత్వ ప్రగతి ప్రణాళిక

జయభేరి, దేవరకద్ర :

ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రగతివైపు అడుగులు వేస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ ప్రసంగించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు.ఏప్రిల్ 2 గ్రామసభలు, గ్రామస్థాయి కార్యక్రమాలు.. ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గస్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లాస్థాయి కార్యక్రమాలు, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశుభ్రత ,ఆరోగ్యం, యువత, క్రీడలు విద్య ,పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం,వ్యవసాయం, మహిళలు ,పర్యావరణం వంటి కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ప్రగతి వైపు అడుగులు వేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్రలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 3 దశల పోరాటం లో భాగంగా మంగళవారం స్థానిక ఎంఆర్ సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.అజయ్ తెలిపారు.సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు చెల్లించడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇప్పటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మీ సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది, ఈ హామీలను నెరవేర్చాలని సమ్మె సమయంలో చేసిన డిమాండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిష్కరిస్తారని హామీ ఇంత వరకు నేర వేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.అజయ్, మండల కోశాధికారి రవీంద్రప్ప, రాఘవేంద్ర కుమార్, ఎం ఐ ఎస్ చంద్రశేఖర గౌడ్, సీఆర్పీలు రాధిక ,శారద , ఐఈడి టీచర్ అనురాధ మరియు సర్వ శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'టెన్త్' విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

- వాట్సప్ లో హాల్ టికెట్స్
- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ వెల్లడి

జయభేరి, దేవరకద్ర :

త్వరలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ ఇచ్చిందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో ఈనెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయన్నారు. అయితే హాల్ టికెట్లు కావలసినవారు ముందుగా 8096958096 అనే నెంబర్ కి హాయ్ అని మెసేజ్ పంపాలన్నారు. ఆ వెంటనే 'వెల్కమ్ టూ మీసేవ' అని రిప్లై వస్తుందన్నారు. తర్వాత (SSC hall ticket March 2026) అని పంపిస్తే లింకు వస్తుందన్నారు. ఆ లింక్ను ఓపెన్ చేసి జిల్లా, మండలం, పాఠశాల పేరును ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్ టికెట్ వస్తుందన్నారు. దాన్ని ఇంటర్నెట్ కేంద్రం లేదా మీ సేవా కేంద్రానికి వెళ్లి ప్రింట్ తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం వెబ్సైట్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు

- దూశెట్టి లలిత-రాంచందర్ గౌడ్ దంపతుల గృహప్రవేశంలో ప్రభుత్వ విప్,
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జయభేరి, యాదగిరిగుట్ట :

పేదలకు కూడు గుడ్డ నీడ కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఏడో వార్డు శ్రీరామ్ నగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన లబ్దిదారులు దూశెట్టి లలిత రామ్ చందర్ గౌడ్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పట్టుబట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ ఇల్లు కల నిజం కావడంతో ఎంతో ఆనందంగా ఉందని,ఇందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన డీజే రాజు

జయభేరి, దేవరకద్ర :

బిఆర్ఎస్ పార్టీ దేవరకద్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ డీజే రాజు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి లతోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ రావుల పల్లి గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ మరియు వార్డ్ సభ్యులు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం రావుల పల్లి గ్రామానికి చెందిన ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన రావుల పల్లి గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ మరియు వార్డ్ సభ్యులు మరియు పలువురు యువకులు, మహిళలు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జియంఆర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నచ్చి, అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీన్గరాలలో గోదాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం జిన్గరాలలో మంగళవారం రూ.30 లక్షలతో చేపట్టే ఆహార ధాన్యాల నిలువ గోదాం నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకును స్ప్రింక్ లర్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర, చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల రైతులకు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి స్ప్రింక్ లర్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీన్గరాలలో వంట కార్మికులకు ఘన సత్కారం

జయభేరి, దేవరకద్ర :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం అమలుకు సంబంధించి విధులు నిర్వహిస్తున్న కమ్మరి లక్ష్మి,చక్రపురం లక్ష్మీలను శాలువలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ యం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'తో మున్సిపాలిటీ అభివృద్ధి

- చైర్మన్ జాం రవి

జయభేరి, శామీర్ పేట్, మర్చి 10:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని 7 వార్డ్ లింగాపూర్ తండా మరియు నాగిశెట్టిపల్లి గ్రామంలో శ్రమదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జాం రవి పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలిసి రహదారులను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రహదారులను శుభ్రం చేసి మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్,నీరజ్ గౌడ్ , చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ ఉషా మేడం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గౌతమి, రాజేశ్వర్ రెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, మాజీ సర్పంచ్ కృపాకర్ రెడ్డి, గ్రామస్తులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చే సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

జయభేరి, తిరుపతి :

సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం మధ్యాహ్నం అందించారు. ఆరుగురు లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. చెన్నారెడ్డికాలనికి చెందిన వెంకటరమణ రెండు లక్షల తొమ్మిది వందల యాభై రూపాయల చెక్కు ను అందుకున్నారు. జీవకోనకు చెందిన మొతుకూరి తేజ రెండు లక్షలా ఎనభై నాలుగు వేలు, లక్ష్మీ దేవి డెబ్బై నాలుగు వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నుంచి అందుకున్నారు. కొత్తపల్లికి చెందిన చంద్రారెడ్డి కి లక్షా అరవై ఆరు వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందించారు. రేణిగుంట రోడ్డు కు చెందిన పరంధామయ్య కు రెండు లక్షల మూడు వేల రూపాయలు, గురుప్రసాద్ మూడు లక్షల ముప్పై రెండు వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణి చేశారు. పేదలకు ఆర్థిక భరోసాను కల్పించేందుకు సీఎంఆర్ ఎఫ్ ను ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, రాజేష్ ఆచ్చారి, బాబ్జీ, సాయిదేవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- కష్టపడి చదివితే భవిష్యత్ అంతా గొప్పగా ఉంటుంది
- తల రాతను మార్చే ఆయుధం చదువు మాత్రమే
- జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొన్నాల బాల్ రెడ్డి
- గజ్వేల్ సిఐ రవి రాజు, మండల విద్యా శాఖ అధికారి ఉదయ భాస్కర్ రెడ్డి

✍ జయభేరి, గజ్వేల్/ములుగు :

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే లక్ష్యంతో చదవాలని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొన్నాల బాల్ రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ రవి, మండల విద్యా శాఖ అధికారి ఉదయ భాస్కర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని క్షీరసాగర్ లో కేబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బోర్డు పరీక్ష నేపథ్యంలో మోటివేషనల్ తరగతి, పరీక్ష ప్యాడ్ లు,పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాల్ రెడ్డి,ఎస్సై రఘుపతి, ఎంపిడివో మేరీ స్వర్ణకుమారి, ఎమ్ఎ న్వో రవి కుమార్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ అమర్నాథ్ రావు,పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,టిపీటీఎఫ్ మండలాధ్యక్షుడు విద్యాధర్ రెడ్డి లతో కలిసి హాజరై విద్యార్థులకు పరీక్ష సా మాగ్రిని అందజేశారు. ముందుగా విద్యార్థులకు ప్రముఖ మోటివేషనల్ వక్త గంప నాగేశ్వర్ రావుతో విద్యార్థులకు బోర్డు పరీక్షలపై మోటివేషన్ తరగతి నిర్వహించి అనంతరం ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లి దండ్రులు శ్రమించి చదివిస్తే మేము ఈ స్థానంలో ఉన్నామని ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్ అంతా గొప్పగా ఉంటుందని తెలిపారు.

ముందు తల్లిదండ్రులు మీరు ఏం కావాలని అనుకో వడం కాదు నువ్వు భవిష్యత్ లో ఏం కావాలో కలలు కని ఆ కళల సహకారానికి తగ్గట్లుగా శ్రమించాలని చెప్పారు. ఈరోజు ఇక్కడ మేము కాబోయే డాక్టర్లు ,ఇంజనీర్లు,బిజినెస్ మెన్స్, టీచర్లను చూస్తున్నామ ని పేర్కొన్నారు. కావున ప్రతి విద్యార్థి కష్టపడి చదివి పది ఫలితాల్లో తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపా ధ్యాయులకు, మండలానికి మంచి పేరును తీసు కురావాలని సూచించారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను అందజే స్తున్న కేబీఆర్ ఫౌండేషన్ కు అతిథులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరశురాం, మాజీ సర్పంచ్ కాయితీ యాదమ్మ నర్సింగ రావు,పీఆర్టీ యూ జనరల్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, టిపీటీఎఫ్ జనరల్ సెక్రటరీ జనరల్ సెక్రటరీ రాజ నర్సింలు, ప్రధానోపాధ్యులు మల్లేశం, రహీం, పీడీ రాం నర్స య్య గౌడ్, పీఈటీ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, ఏంఐఎస్ తాడెం వెంకటేష్ తో పాటు పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

✍ జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 10 :

తుర్కపల్లి మండలం చోక్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని భూనిర్వాసి తుల సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ భూక్యరాజారాం నాయక్ మంగ ళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇండ్ల నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పించాలని, పునరా వాస నూతన గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి త్వరగా అభివృద్ధి చేయాలని, పట్టా భూముల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని, ఇప్పటివరకు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు బతుకుదెరువు కోసం వలస వెళ్లిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆర్డీవో తో మాట్లాడి భూ నిర్వాసితుల సమస్యను త్వరగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఆర్డీఓ ఫోన్లో మాట్లాడుతూ త్వరలో గ్రామాన్ని పర్యటిస్తామని సాధ్యమైనంత త్వరగా మీ సమస్యలు పరి ష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడులను అందజేస్తున్న గిద్దె

✍ జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 10 :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ పరీక్షా ప్యాడ్ లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మండలంలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థులకు తానే స్వయంగా ఢిల్లీ పర్యటనకు తీసుకొని వెళ్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. మోతీరాం తండా కు చెందిన బానోతు శ్రీను మాట్లాడుతూ పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూ పారాణి, మాధవరం కృష్ణ, గుండ ప్రభాకర్, మాధవరం రాజయ్య, సురబోయిన యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘటిత శక్తి ద్వారానే రైతుల సమస్యల పరిష్కారం

✍ జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 10 :

సంఘటిత శక్తి ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు కడియాల అశోక్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ కిసాన్ 1949లో మార్చి 4వ తేదీ రాజస్థాన్ లో ప్రారంభించబడి దేశవ్యాప్తంగా సభ్యత్వం చేస్తూ రైతు సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంస్థగా ఉన్నద ని అన్నారు. పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటే అని నినాదం ద్వారా ముఖ్యంగా గ్రామ మంత్రిని ఒక కుటుంబంగా సంఘం భావిస్తుందని అన్నారు. రైతులు పండించే పంటలకు ఉత్పత్తి ఖర్చుల ఆధారంగా లాభసాటి రావాలని భారతీయ కిసాన్ సంగ్ యొక్క లక్ష్యం అని అన్నారు. తుర్కపల్లి మండలంలోని విద్యుత్ కనెక్షన్ కు సంబంధించిన విషయాన్ని స్థానిక కమిటీ విద్యుత్ అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార దర్శి తునికి నరేందర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి రావి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బెజ్జంకి పాపిరెడ్డి, మండల కార్యదర్శి సుంకరి శంకరయ్య, గ్రామ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కీసర సర్కిల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- ఇంటింటికి చెత్త సేకరించిన మున్సిపల్ సిబ్బంది

✍ జయభేరి, శామీర్ పేట్, మర్చి 10:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించారు. ఎస్ ఏ టీ ద్వారా ప్రతిరోజూ ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. అనంతరం చెత్త సేకరించని నివాసాలను గుర్తించి ఎస్ ఎఫ్ ఏ &ఎస్ ఏ టీ ద్వారా ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ వె ల్లడించారు.

నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

✍ జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాలలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10 గంటలకు చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం 11గంటలకు చిన్నచింత కుంట మండలం లాల్ కోటలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో, పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం చిన్న చింతకుంట మండలం కు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పా ల్గొంటారు.కావున ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ అధ్య క్షులు, సర్పంచ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

✍ జయభేరి, చింతపల్లి :

ఆధ్యాత్మిక చింతనను అనుకరిస్తూ భగవంతుని యొక్క అనుగ్ర హం పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మో త్సవాలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకటంపేట (తిదేడు) మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం హాజరై తిలకిస్తున్నానని తెలిపారు ప్రజలందరిపై భగవంతుని యొక్క ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నగరపాలక సంస్థలో ఏసీబీ దాడులు

గుంటూరు నగరపాలక సంస్థలో అవినీతి ఫిర్యాదులపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. డీజీపీ ఆదేశాల మేరకు నేడు, రేపు కూడా సోదాలు కొనసాగుతాయని, టౌన్ ప్లానింగ్ విభాగంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికా రులు తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందిని విచారిస్తున్నారు. అవినీతికి పాల్పడిన వారిని విడిచిపెట్టేది లేదని ఏసీబీ బృందం స్పష్టం చేసింది. ఈ దాడులు నగరపాలక సంస్థలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

ఉపాధ్యాయులుగా.. విద్యార్థులు..

- లక్ష్మీపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

✍ జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవా రం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపా ధ్యాయులుగా అధికారులుగా వ్యవహరించి అందరిని అలరించారు.ఈ సందర్భంగా వి ద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థుల కు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా శ్వేతా మహంతి, డి ఈ ఓ గా సాయి వరుణ్ తేజ్, ఎంఈఓ తనుజశ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం గా బల్సు చందన లు పాఠశాల ను సందర్శించి తనిఖీ చేయడం అందరిని ఆకట్టుకుంది. హెచ్ యం గా యం. నవ్య శ్రీ ఉపాధ్యాయులు గా తారక రాము, బాలకృ ష్ణ, అఖిల, అమూల్య, సౌమ్య, అర్చన, ఆశమ్మ, వైష్ణవి, కావ్య శ్రీ, ఇందు, లక్ష్మీ, సుప్రియ, జగదీశ్, గోపాల కృష్ణ లు ఉపాధ్యాయులుగా వ్యవరించారు.ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, విద్యా వాలింటర్ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

- లింగ సమానత్వానికి పాటుపడిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే
- తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే.."
- ఎం శ్రీను దేవుని బండ తండ సిపిఐ పార్టీ సర్పంచ్

✍ జయభేరి, షాద్ నగర్, మార్చి 10 :

దేవుని బండ తండా గ్రామ పంచాయతీలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా దేవుని బండ తండా సర్పంచ్ ఎం శ్రీను మాట్లాడు తూ... అవమానాలను ధిక్కరించి అణగారిన ఆడపిల్లలకు అక్షరాలు నేర్పించిన భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురా లు, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక ఉద్యమకారిణి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సంఘ సంస్కర్త, రచయిత్రి, స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, విద్య క్రాంతి రేఖ సావిత్రిబాయి పూలే కు విప్లవ జోహార్లు. ఆధునిక భారతదే శంలో మొట్టమొదటిగా బ్రాహ్మణీయ కులత త్వ సంస్కృతి మత వ్యవస్థల పై యుద్ధం ప్రక టించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీ బాయి..!!

సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజ న్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురా లు..!! మహిళ హక్కులే మానవహక్కులని నినదించి దాడులు,వివక్షతను,అవమానా లు,అడ్డంకులు, అనేక అవరోధాలను సైతం ఎదుర్కొంటు సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు సావిత్రి భాయి పూలే..!!

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురా లిగా,రచయితగా,సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన త్యాగం, నడిపిన పోరాటం చారి త్రాత్మకం..

స్త్రీ జాతి ఆణిముత్యం కరుడుగట్టిన బ్రాహ్మణి జం కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి విముక్తి కల్పించిన మహా సంకల్ప మాతృమూర్తి...స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు ప్రసాదించిన మానవి సావిత్రిబాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని బండ తండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ బాదావత్ శ్యామ్ లాల్ గారు గ్రామ సెక్రెటరీ గీతా గారు వార్డు సభ్యులు మారు వాలి గ్రామ పెద్దలు బాదావత్ శంకర్ లక్ష్మణ్ గ్రామ అం గన్వాడీ టీచర్ సుమతి, గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధిలేని వారికి తగిన ఘుణపాఠం?

✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు గుడి, బడి అనేతేడానే లేకుండా ఎక్కడపడితే అక్కడే నిత్యావసరవ్యారద్దాలు పడేయటం అంవాయితీగా మారింది అండానికి నిదర్శ నం జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ సూరారం కాలనీలో మంగళ వారం ఉదయం, 7,45,ని, కు ప్రభుత్వ పాఠశాల జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ప్రతిరోజు స్థానికులు కొందరు ఇంట్లోని చెత్తను తీసుకొచ్చి గేటు ముందర వేయడం చాలా బాధాకరం ఇక్కడ చదువు కునే వారంతా పేద, మధ్యతరగతి విద్యా ర్థులే. ఇక్కడ చెత్త వేయరాదని పలు మార్లు హెచ్చరించిన వినకపోవడంతో స్థానిక పెద్దలతో మరియు విద్యార్థులతోకాలనీ గల్లీ, గల్లీ బ్యాండ్ బజాలతో కొట్టుకుంటూ గల్లీలో తిరుగుతూ చెత్త వేసినట్టయితే మీపైన కేసు వేయబడుతుంది మరియు మున్సిపాలిటీకి అప్పగించవలసి వస్తుందని వారిని హెచ్చరి స్తూ మైకు ద్వారా గల్లి గల్లి తిరిగి పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కోన రవీందర్ ముదిరాజు ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్ట డం జరిగింది. దీనితో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఇటువంటి కార్యక్రమాల వల్ల పర్యావరణాన్ని కాపాడమే కాక ఇక్కడ చదు వుకునే విద్యార్థులు కూడా మంచి వాతావ రణం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాల వలన బుద్ధిలేని వారికి తగిన ఘుణపాఠమని వాళ్ళు చెప్పడం జరిగింది.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ఫరూక్ నగర్ మండల మహిళ సంఘం అధ్యక్షురాలు నాల్లపురం అరుంధతి వెంకట్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, మార్చి 10 :

రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండల మహిళా సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు నాల్లపురం అరుంధతి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... మహిళల గొప్పతనాన్ని గుర్తుచేసే రోజే మహిళా దినోత్సవం అని అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాదు! ప్రపంచంలో ఉద్యోగం, వ్యాపారం వంటి అనేక రంగాలలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు. మహిళల హక్కులు, సమానత్వం, సాధించిన విజయాలు సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసే ప్రత్యేకమైన రోజు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని అన్నారు. అందుకే మహిళల గౌరవాన్ని, వారి శక్తిని గుర్తించి వారిని ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. మహిళలు సమాన హక్కులు పొందడానికి, మంచి వేతనం కోసం మరియు పని చేసే హక్కుల కోసం ఉద్యమాలు చేశారు. 1908లో అమెరికాలో వేలాది మహిళలు తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఆ ఉద్యమాల ప్రభావంతో 1910లో కోపెన్‌హేగన్‌లో జరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో మహిళల కోసం ఒక ప్రత్యేక దినాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అప్పటి నుండి మార్చి 8ను ప్రపంచ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు అని అన్నారు.మహిళలు కుటుంబానికి మూలస్తంభం లాంటివారు. ఒక తల్లి తన పిల్లలను ప్రేమతో పెంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతుంది. ఒక భార్య కుటుంబాన్ని సమర్థంగా నిర్వహిస్తుంది. ఒక కుమార్తె కుటుంబానికి ఆనందాన్ని తీసుకొస్తుంది.ఇప్పటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, శాస్త్ర సాంకేతిక రంగం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ఉదాహరణకు భారత దేశంలో కల్పనా చావ్లా, పి.వి. సింధు, కిరణ్ బేది వంటి మహిళలు తమ ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. వీరి విజయాలు మహిళల శక్తి ఎంత గొప్పదో ప్రపంచానికి నేటి తరంలో అందరూ చూడడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారులు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..

- ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్
- గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పచ్

జయభేరి, షాద్ నగర్, మార్చి 10 :

ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ చందు నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీడీవో బన్సీలాల్, ఎంపీఓ జయంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ల శ్రీలత తిరుపతయ్యలతో కలిసి సర్పంచ్ చందు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. గ్రామపంచాయతీకి భవనం లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ. 20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. త్వరలోనే గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు గ్రామంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చందు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సారూ.. జరా మా స్కూల్ దిక్కు చూడు..

- పాఠశాలకు రాని ప్రధానోపాధ్యాయుడు
- విట్యాల ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్

జయభేరి, షాద్ నగర్, మార్చి 10 :

విట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి రవికుమార్ ప్రధానోపాధ్యాయుడు అసలు స్కూలుకే రావడం లేదని విద్యార్థులు మంగళవారం స్కూలుకు తాళం వేసి సర్పంచ్ ఇంటికి వెళ్లడం జరిగింది. ఈ విషయంపై ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందిస్తూ పరీక్షలలో ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడిమని చదివించాల్సిన టీచరు అసలు విద్యార్థులకు పాఠాలే బోధించకపోవడం చాలా బాధాకరం. విద్యార్థులకు రావాల్సినటువంటి స్నాక్స్ కూడా ఇవ్వనటువంటి పరిస్థితి ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులను చదివించడానికి తల్లిదండ్రులు ఎందుకు ఆలోచిస్తున్నారో ఈ ఒక్క సంఘటనను బట్టి మనకు అర్థమవుతోంది.హెచ్ఎం రవికుమార్ అసలు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పాఠాలు చెప్పడం ఆపేసి ఫోన్ లోపలే మునిగి తేలుతూ ఉంటాడని విద్యార్థులు వాపోతున్నారు. కాబట్టి రవికుమార్ పై ఉన్నత విద్యాధికారి విచారణ జరిపి సస్పెండ్ చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, బన్నీ, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- వజ్రేష్ యాదవ్
- రంజాన్ తోఫా పంపిణీ చేసిన రాఘవేందర్ గౌడ్

జయభేరి, మేడ్చల్ :

మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో మేడ్చల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్లిం ప్రజలకు రంజాన్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సామరస్యానికి, పరస్పర సహకారానికి ప్రతీక అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సమాజానికి తన వంతు సహాయంగా రాఘవేందర్ గౌడ్ పేద ముస్లిం ప్రజలకు పండుగ కనుక అందించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ నెలలో ఉపయోగపడే విధంగా ఈ తోఫా కిట్‌లను అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. రాఘవేందర్ గౌడ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిపేట శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, జకట దేవా, శ్రీనివాస్ రెడ్డి, చాప రాజు, రంజిత్ ముదిరాజ్, జైపాల్ రెడ్డి, రేగురాజు, పానుగంటి మహేష్, కాటికి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేశపాత్రునిపాలెం గ్రామంలోని సాయినగర్ కాలనీలో పరవాడ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వంటి సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే గంజాయి సేవనం వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు చట్టపరమైన పరిణామాల గురించి ప్రజలకు సూచనలు ఇచ్చి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కాలనీలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్యే బండారుకు పట్టాదారు పాసుబుక్కు అందజేత

జయభేరి, పరవాడ:

పరవాడ మండలంలో భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మునుపటిలా ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో కొత్త పాసుపుస్తకాల జారీకి మండల రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమైంది. ఇందులో భాగంగా మంగళవారం పరవాడ రెవెన్యూ వెన్నెలపాలెం గ్రామ రైతులకు పాస పుస్తకాల జారీలో భాగంగా తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి భూమికి సంబంధించి ఆయన పేరు మీద ముద్రించబడిన పట్టాదారు పాసుబుక్కును మంగళవారం ఆయన నివాసంలో వీఆర్వోలు కమల, బొడ్డు శ్రీను అందజేశారు. విఆర్ తో పాటు లోకి రెడ్డి అభి నాయుడు, భోజంకి అప్పలనాయుడు, గొంప మారునాయుడు, బండారు వీరు నాయుడు తదితరులు ఉన్నారు.

రథోత్సవం సందర్భంగా టీడీపీ, బీజేపీల మధ్య విభేదాలు

జయభేరి, కదిరి ;

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా టీడీపీ, బీజేపీల మధ్య విభేదాలు తలెత్తాయి. బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో కదిరి ఎమ్మెల్యే కందికుంటపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన అహం తీర్చుకోవడానికి పోలీసులపై ఒత్తిడి తేవడం సరికాదని, దేవుని వద్ద రాజకీయాలు వద్దని, ఎమ్మెల్యే కోరిక తీరాలంటే ఒక్కరే తేరును జరుపుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రఖ్యాతిగాంచిన కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కదిరి తేరు ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రాజకీయ కారణాలతోనే తనపై ఆంక్షలు విధించారని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. తేరులో పాల్గొనకుండా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు.

రైతు వేదికలో ఏటీఎమ్ఏ పథకంపై రైతులకు అవగాహన

- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన : చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి

జయభేరి, శామీర్ పేట్, మర్చి 10:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏటీఎమ్ఏ పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ చంద్రకళ,ఏ డి ఏ వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో మెళుకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలన్నారు. అదేవిధంగా వాతావరణ మార్పులకు అనుగుణంగా, వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాలతి మాధవరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బిక్షపతి, కౌన్సిలర్లు జశ్వంత్ రెడ్డి, దీపిక, హనుమాన్ దాస్, వనజ , మౌనిక శ్యామ్ , ఏఓ రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన చైర్మన్ జాం రవి

జయభేరి, శామీర్ పేట్, మర్చి 10:

మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో 24 వార్డుకు చెందిన ఏర్పుల లక్ష్మి (75) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. అయితే ఈ విషయం తెలుసుకున్న వార్డ్ కౌన్సిలర్ మాధవి భూమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ జామ్ రవికి సమాచారం అందించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ జాం రవి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కేశవరం అధ్యక్షుడు కొంపల్లి భూమేష్ గౌడ్, కౌన్సిలర్ నీరజ్ గౌడ్, నవీన్ ,సరిత శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

జయభేరి, యాదగిరిగుట్ట, మార్చి 10 :

లక్ష్మీ నరసింహస్వామి కొలువైన యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లేందుకు కొనసాగుతున్న ఎంట్రీపై ఓవర్ నిర్మాణం పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకుంటూ,పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సురక్షితంగా ప్రయాణించేలా ఘాట్ రోడ్డు పనులను సమయానికి పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా హక్కులు భద్రత పై మానవహారం

జయభేరి, పరవాడ:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మిషన్ శక్తి) మార్చ్ 2వ తేది నుండి 20వ తేది వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలికలు మరియు డ్వాక్రా మహిళలకు, మహిళ మరియు బాలికల గౌరవం, భద్రత, హక్కులను గురించి అవగాహన చేసి మానవహారం చేసారు అలాగే కె గొర్లివానిపాలెం అంగన్వాడీ కేంద్రం లో పురుషులకు లింగ సమానత్వం లో భాగంగా వంటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్యామల కుమారి, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి మరియు స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశము.. ఎగ్జామినేషన్ కిట్ పంపిణీ

- మిరియాల అశోక్ వారి కుమార్తె సుదీప్తి విద్యార్థుల ఎగ్జామినేషన్ సామాగ్రి పంపిణీ

✍ జయభేరి, చందంపేట :

జడ్పి హెచ్ఎస్ చందంపేట పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశములో మిరియాల అశోక్ వారి కుమార్తె సుదీప్తి ఎగ్జామినేషన్ సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జిహెచ్ఎం శ్రీమతి పి లీలారాణి మాట్లాడుతూ హైస్కూలు జీవితము మరుపు రానిదని విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాల పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు మిరియాల అశోక్ సేవ ట్రస్ట్ వారికి ధన్యవాదములు తెలియజేసినారు. పదవ తరగతి విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అభివృద్ధి చెంది ఉన్నత రంగాలలో స్థిరపడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో ఎం చంద్రశేఖర్ గోవిందు కొండయ్య జోసెఫ్ చౌదరి రామచంద్రు విజయ ఎల్ మధు డాక్టర్ వెంకట్ సంధ్యారాణి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.

ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసదనం నిర్మాణమునకు విరాళం అందజేత

✍ జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనం మొదటి అంతస్తూ నిర్మాణ నిధికి శ్రీమతి సావిత్రమ్మ ఫ్యామిలీ పెన్షనర్ తన భర్త జ్ఞాపకార్థం రూ 10,000 జరిగిన సమావేశం నందు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్యలకు అందజేసినారు. ఈ సందర్భంగా సంఘ బాద్యులు, ఉపాధ్యక్షులు, ఆకుల పల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి మాట్లాడుతూ సంఘ సేవాసదనం నిర్మాణమునకు పెన్షనర్ దాతల ఆర్థిక సహకారము వెలకట్టలేని ది అన్నారు. దేవరకొండ పెన్షన్ సభ్యుల ఆర్థిక సహకారంతో 35×100=3,500 అడుగుల విస్తీర్ణంలో మొదటి అంతస్తూ నిర్మాణం చేపట్టి పూర్తిచేయడం గొప్ప విషయం అన్నారు. ఇందులో దాతల సహకారం వెలకట్టలేని అన్నారు. దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ముసిని వీరయ్య, మౌలానా, మోటమర్రి పురుషోత్తం, గంధం వసంత, వాసుదేవమ్మ, శకుంతల, సత్యావతి, లక్ష్మీముత్యాలు, లక్ష్మి, దెబోరమ్మ వనం ముత్యాలు, వెంకన్న, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

✍ జయభేరి, చింతపల్లి :

ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రాంత ప్రజలు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో ఆనందంగా మెలగాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, రమావత్ కొండల్ నాయక్, తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి, జూలూరు శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

WAM మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

✍ జయభేరి, దేవరకొండ :

WAM మహిళా విభాగ్ దేవరకొండ మహిళా దినోత్సవం సందర్భంగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ నీ, 10వ వార్డ్ కౌన్సిలర్ గా ఎన్నికైన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ శ్రీమతి గుద్దేటి మాధవినీ ఆదరణ సోషల్ సర్వీస్ సొసైటీని ఆర్యవైశ్య ముద్దుబిడ్డ శ్రీమతి పందిరి జ్యోతి వెంకన్న వాం సభ్యులు సన్మానించినారు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు మహారాణులు WAM మహిళలందరికీ కిరీటం పెట్టి మహారాణులను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గోవిందు పద్మ జగతయ్య, సెక్రెటరీ సముద్రాల జయ ప్రభాకర్, ట్రెజరర్ నీలా స్వాతి రమేష్ వాము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిమ్ సోదరులకు ఈద్ కానుక

- GHMC పీర్జాదిగూడ & మేడిపల్లి డివిజన్లలో ఐక్యతకు ప్రతీకగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం

✍ జయభేరి, మేడిపల్లి :

ముస్లిం సోదరుల పవిత్ర పండుగ ఈద్ ను పురస్కరించుకుని "Musalmanno Ko Eid Ka Tohfa" కార్యక్రమాన్ని GHMC పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ DCC అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, మేడిపల్లి హనుమాన్ దేవాలయ చైర్మన్ రామ్ రెడ్డి, పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గ, నాయకులు మాజీ కార్పొరేటర్లు సుభాష్ నాయక్, అనంత్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బొడిగె కృష్ణ, యాసారం మహేష్, కుర్ర శ్రీకాంత్, సత్యనారాయణ.

పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. మతభేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ఈద్ పండుగ సోదరభావం, ఐక్యత మరియు ప్రేమకు నిదర్శనం అని తెలిపారు. ముస్లిం సోదరులందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముస్లిం సోదరులకు ఈద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఐక్యత, సోదరభావాన్ని మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు

- మహిళలు చైతన్యం కావాలి సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే శ్రీవిద్య పాపం కాదు అవసరమని గుర్తించి కులాలకు, మతాలకు, లింగ బేధాలకు అతీతంగా పాఠశాలలను స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేసినారు సమాజం నుంచి వేధింపులు ఎదుర్కొని విద్య కోసం ముందడుగు వేశారు వీరిని ఆదర్శంగా తీసుకొని మహిళలు చైతన్యమై అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, గడ్డం బిక్షమయ్య,పున్న బిక్షమయ్య, పెరికేటి శ్రీనివాస్ చారి లైబ్రరీ శారద శివ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థినులు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల రీజినల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ స్టడీస్ ఉస్మానియా యూనివర్సిటీలో రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్మెంట్) డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో NSS unit l & ll విద్యార్థినీల కు గవర్నమెంట్ సమన్వయంతో యువ ఆపద మిత్ర వాలంటీర్స్ కు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి గుండెపోటుకు గురైనప్పుడు బాధితులను సి పి ర్ చేసి ఏ విధంగా కాపాడాలి వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షించాలో, భూకంపాలు, సునామీలు వచ్చినపుడు బాధితులకు వైద్య సహాయం, వారిని ఏ విధంగా సుర క్షిత ప్రాంతాలకు చేర్చాలి అనే అంశాల పైన వారం రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.గవర్నమెంట్ సహకారం తో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్ర వాలంటీర్స్ కు శనివారం తెలంగాణ మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ విద్యార్థిని లు గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అధ్యాపక బృందం, NSS యూనిట్ l&ll ఇంచార్జజీలు డాక్టర్.ఎ.శ్యామల, ఎ.మీనేశ్వరి అభినందించారు.

55వ జాతీయ భద్రతా వారోత్సవాలు

✍ జయభేరి, పరవాడ:

ఎస్ ఎన్ ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జె ఎన్ పి సి పరవాడలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు మార్చి 4వ తేదీ నుండి 10వ తేదీ 2026 వరకు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో సంస్థ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ వర్క్‌మెన్ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలు మార్చి 4వ తేదీన సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కుమారేశన్ రాజేంద్రన్ భద్రతా జెండాను ఆవిష్కరించడం ద్వారా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన పని ప్రదేశాల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా ఇ హచ్ ఎస్ (ఎన్విరాన్మెంట్ , హెల్త్ అండ్ సేఫ్టీ) బృందం ఆధ్వర్యంలో ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ వర్క్‌మెన్ కోసం పలు పోటీలు నిర్వహించబడ్డాయి. అదేవిధంగా సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా పరవాడ, తానం మరియు లంకెలపాలెం పరిసర ప్రాంతాల పాఠశాలల విద్యార్థుల కోసం డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించబడ్డాయి.

పైడిమాంబ, ముత్యమాంబ అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత ముత్యమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా తెదేపా సీనియర్ నేత,మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సతీ సమేతంగా ముత్యమాంబ అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారు దంపతులకు ఉత్సవ కమిటీ పెద్దలు,స్థానిక టిడిపి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పసుపు కుంకుమలు,చీర సారెలు సమర్పించి బండారు దంపతులు ముత్యమాంబకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే పరవాడ పైడిమాంబ అమ్మవారిని మూడవ వారం ఎమ్మెల్యే బండారు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముత్యమాంబ, పైడిమాంబ అమ్మవార్ల కృపకటాక్షాలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఎమ్మెల్యే బండారు దంపతులు ఆకాంక్షించారు.

ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమైన అడుగు పడింది. ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారం, కృషితో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన హెచ్ఎండిఏ అధికారులు మొత్తం రూ.13.00 కోట్ల నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశారు. ఈ నిధులలో భాగంగా రూ.3 కోట్ల 40 లక్షలతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే రూ.9 కోట్ల 60 లక్షల వ్యయంతో సుమారు 10 కిలోమీటర్ల మేర బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి కాలనీలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచనున్నారు. ఇక హెచ్ఎండిఏ లేఔట్ పరిధిలోని రోడ్లపై చెత్త పేరుకుపోయి నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు 42 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయి. అదేవిధంగా లేఔట్‌లో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలంలో కూరగాయల వ్యాపారం సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే సుమారు 8 ఎకరాల పార్కు స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, స్ట్రీట్ లైట్స్ పెద్దలు మరియు పిల్లలకు ఆటవిడుపు కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఇంకా వెస్ట్ సైడ్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నెల రోజుల పాటు.. చక్కెర తినడం మానేసి చూడు

హైదరాబాద్ ఫిబ్రవరి 3 :

మనం తీసుకునే ఆహారంలో చక్కెర ఒక భాగమైనదని చెప్పవచ్చు. ఉదయం నిద్రలేచింది మొదలు సాయంత్రం నిద్రించే వరకు ఏదో ఒక రూపంలో చక్కెరను తీసుకుంటూనే ఉంటాం. టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, కుక్కీస్ ఇలా ఏదో ఒక రూపంలో చక్కెర మన శరీరంలోకి వెళ్తూనే ఉంటుంది. అయితే చక్కెరను తీసుకోవడం 30 రోజుల పాటు మానేయడం వల్ల మనం అనేక శారీరక, మానసిక మార్పులను గమనించవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే చక్కెరను మానేసిన తరువాత మొదట్లో మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. చక్కెరను తీసుకోవడం మానేసిన తరువాత చిరాకు, అలసట, ఆందోళన వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. మెదడు చక్కెర అందించే డోపమైన్ హిట్ ను కోల్పోవడం వల్ల ఇలా జరుగుతుంది. చక్కెర తీసుకోవాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. శరీరం నెమ్మదిగా చక్కెరకు దూరం అయ్యే కొద్దీ ఈ కోరికలు తగ్గుతూ వస్తాయి.

కొవ్వు కరుగుతుంది..

డిటాక్స్ ట్రెండ్ కంటే ఎక్కువగా చక్కెరను తీసుకోకపోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలే ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇలా చక్కెరను తీసుకోవడం తగ్గించడం వల్ల క్రమంగా రెండవ వారం నాటికి రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. రక్తంలో గ్లూకోజ్ మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుంది. ఇన్సులిన్ స్థాయిలు తగ్గడంతో శరీరం నిల్వ ఉన్న కొవ్వును కరిగించడం ప్రారంభిస్తుంది. తద్వారా శరీర బరువు తగ్గుతుంది. ఇక మూడవ వారం కూడా చక్కెరను తీసుకోవడం మానేయడం వల్ల మనం దీర్ఘకాలిక ప్రయోజనాలనుగమనించవచ్చు. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దద్దుర్లు, మంట, మొటిమలు, పగుళ్లు వంటివి తగ్గుతాయి. అకాల వృద్ధాప్యం రాకుండా ఉంటుంది. రక్తంలో చక్కెర క్రాష్ లు తగ్గడం వల్ల మనం మరింత స్థిరంగా దృష్టి కేంద్రీకరించవచ్చు.

కొలెస్ట్రాల్ అదుపులో..

క్యాలరీలు తీసుకోవడం తగ్గడం వల్ల శరీర బరువు తగ్గడాన్ని మనం ఎక్కువగా గమనించవచ్చు. అంతేకాకుండా అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వంటి కాలేయ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు. ఇక చక్కెర ఉండే స్వీట్లు, పానీయాలు, బేక్ చేసిన వస్తువులు తీసుకోవడం తగ్గించడం వల్ల ప్రజలు పండ్లు, గింజలు వంటి వాటిని తీసుకోవడానికి మొగ్గు చూపుతారు. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. చక్కెర కలిగిన ఆహార పదార్థాలకు బదులుగా నానబెట్టిన ఖర్జూరాలు, పెరుగు వంటి వాటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

ఉత్సాహంగా మారుతారు..

అంతేకాకుండా చక్కెరలో వచ్చే హెచ్చుతగ్గులు బద్దకం, చిరాకుకు కారణమవుతాయి. కనుక చక్కెరను మానేయడం వల్ల మనం ఉత్సాహంగా ఉండడంతో పాటు మానసికంగా ఉత్సాహంగా ఉండవచ్చు. ఇలా నెలరోజుల పాటు చక్కెర తీసుకోవడం మానేయడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. చక్కెర మానేయడం తాత్కాలికంగానే కాకుండా స్థిరమైన జీవనశైలి ఎంపికగా ఉండాలని వారు సూచిస్తున్నారు. చక్కెరకు బదులుగా బెల్లం, తేనె, ఖర్జూరం వంటి వాటిని మితంగా తీసుకోవాలి. అలాగే తీపి వంటకాల తయారీలో చక్కెరకు బదులుగా యాలకులు, దాల్చిన చెక్క వంటి వాటిని వాడడం వల్ల తీపి తింటున్నామన్న అనుభూతి పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

జంక్ ఫుడ్ మానేస్తే.. మీ ముఖంలో కనిపించే మార్పులు

జంక్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదని అందరికీ తెలుసు. అయినా సరే చాలామంది ఆ ఫుడ్ నే ఇష్టంగా తింటుంటారు. కానీ జంక్ ఫుడ్ ని ఒక 30 రోజులు మానేస్తే మీ శరీరంలో ఎన్ని మార్పులు జరుగుతాయో తెలుసా? ముఖ్యంగా ఫేస్ లో కనిపించే ఈ మార్పులు చూస్తే షాక్ అవుతారు.

30 రోజులు జంక్ ఫుడ్ మానేస్తే..

మనలో చాలామంది ఫాస్ట్ ఫుడ్, ప్యాకేజ్డ్ స్నాక్స్, కేక్‌లు, చిప్స్ వంటి పదార్థాలను ఇష్టంగా తింటుంటారు. కానీ అవి మన శరీరం, ముఖ్యంగా చర్మంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసా? ఆరోగ్య నిపుణులు, స్కిన్ కేర్ ఎక్స్‌పర్ట్‌ల ప్రకారం కేవలం 30 రోజులు జంక్ ఫుడ్ మానేయడం ద్వారా ముఖంలో కలిగే మార్పులేంటో ఇక్కడ తెలుసుకుందాం.

మృదువుగా మారుతుంది

జంక్ ఫుడ్ ఎక్కువగా సాచ్యూరేటెడ్ ఫ్యాట్స్, షుగర్, ప్రాసెస్‌డ్ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మంలో ఇన్ఫ్లమేషన్ ను పెంచుతుంది. ముడతలు, ఎరుపు, పొడిబారడం వంటి సమస్యలకు కారణమవుతుంది. జంక్ ఫుడ్ మానేసిన వెంటనే, శరీరంలోని ఇన్ఫ్లమేటరీ రియాక్షన్స్ తగ్గుతాయి. 30 రోజుల్లో చర్మం సహజంగా హైడ్రేటెడ్ గా, మృదువుగా మారుతుంది. ముఖ్యంగా కేకులు, కోల్డ్ డ్రింక్స్, చిప్స్ మానడం వల్ల చర్మం.. లోపలి తేమను నిలుపుకోవడానికి అవకాశం ఉంటుంది.

కొల్లాజెన్ ఉత్పత్తిపై ప్రభావం

షుగర్ అధికంగా తీసుకోవడం వల్ల చర్మంలోని కొల్లాజెన్ దెబ్బతింటుంది. కొల్లాజెన్ శక్తిని కోల్పోవడం వల్ల చర్మంపై ముడతలు మొదలవుతాయి. 30 రోజులు జంక్ ఫుడ్ మానేయడం ద్వారా, కొల్లాజెన్ ఉత్పత్తి సక్రమంగా ఉంటుంది. దానివల్ల చర్మం స్థిరంగా ఉంటుంది, ముడతలు తగ్గుతాయి. కాంతివంతంగా మారుతుంది.

ముఖం స్లిమ్ గా కనిపించడం

జంక్ ఫుడ్ ఎక్కువగా సోడియం, ఫ్యాట్, ప్రాసెస్‌డ్ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో వాటర్ రిటెన్షన్, మలినాలు, ఫేస్ బ్లోటింగ్ కు కారణమవుతుంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం, 30 రోజులు జంక్ ఫుడ్ మానేసి.. సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఫేస్ బ్లోటింగ్ తగ్గి ముఖం స్లిమ్ గా కనిపిస్తుంది. అలాగే, యాంటీ ఆక్సిడెంట్‌లు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవడం వల్ల చర్మం లోపలి నుంచి మెరుగుపడుతుంది.

ముఖం ఫ్రెష్ గా..

జంక్ ఫుడ్ లోని ఫ్యాటీ, ప్రాసెస్‌డ్ పదార్థాలు శరీరంలోని యాంటీఆక్సిడెంట్ స్థాయిలను తగ్గిస్తాయి. చర్మం యూవీ కిరణాల ప్రభావానికి లోనవుతుంది. జంక్ ఫుడ్ మానేసి.. ఇతర ఫ్రూట్స్, వెజిటబుల్స్ తీసుకుంటే వాటిలోని యాంటీ ఆక్సిడెంట్‌లు చర్మ రికవరీని వేగవంతం చేస్తాయి. సన్‌డ్యామేజ్ తగ్గి, చర్మం తాజాగా మారుతుంది.

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

చర్మంలో కనిపించే ఈ మార్పులు మానసికంగా పెద్ద మార్పులకు దారితీస్తాయి. 30 రోజులు జంక్ ఫుడ్ మానేస్తే.. ముఖం స్పష్టంగా మెరుస్తుంది, చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. జంక్ ఫుడ్ మానేయడం ఒక్క చర్మ ఆరోగ్యానికే కాదు.. మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

జుట్టుకు ఎన్ని రోజులకు ఒకసారి ఆయిల్ రాయాలి?

జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరగడానికి మనం తలకు నూనె రాస్తుంటాం. తలపై నూనెతో స్మూత్ గా మసాజ్ చేస్తే ప్రశాంతంగా అనిపిస్తుంది. జుట్టు కుదుళ్లు కూడా బలపడతాయి. జుట్టు చక్కగా పెరగాలంటే ఎన్ని రోజులకు ఒకసారి నూనె రాయాలి? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా?

మనం జుట్టుకు రెగ్యులర్ గా నూనె రాస్తుంటాం. దానివల్ల జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. కానీ జుట్టుకు ఎన్ని రోజులకు ఒకసారి ఆయిల్ రాయాలి? రోజూ రాయడం మంచిదా? లేక వారంలో ఒకటిరెండు సార్లు రాస్తే సరిపోతుందా? నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

వారానికి 1-2 సార్లు

ఆరోగ్య నిపుణుల ప్రకారం జుట్టుకు వారానికి 1-2 సార్లు ఆయిల్ రాయడం మంచిది. సాధారణ లేదా డ్రై హెయిర్ ఉన్నవారు వారానికి రెండు సార్లు రాసుకోవచ్చు. ఆయిలీ స్కాల్ప్ ఉన్నవారు వారానికి ఒకసారి జుట్టుకు నూనె రాస్తే సరిపోతుంది. దానివల్ల స్కాల్ప్ ఉత్పత్తి చేసే సహజ నూనెలపై చెడు ప్రభావం పడదు.

రోజూ రాస్తే ఏమవుతుంది?

సాధారణంగా చాలామంది రోజూ నూనె రాసుకుంటే జుట్టు బాగా పెరుగుతుందని అనుకుంటారు. కానీ దానివల్ల హెయిర్ ఫోలికల్స్ బలహీనపడే అవకాశం ఉంది. అంతేకాదు దుమ్ము, ధూళి వంటివి తలపై చేరి చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఫలితంగా చుండ్రు, ఇర్రిటేషన్, హెయిర్ ఫాల్ వంటి సమస్యలు ఎదురవుతాయి.

నూనె వేడి చేసి రాస్తే..

ఆయిల్ వాడటం వల్ల జుట్టుకు హైడ్రేషన్ లభిస్తుంది. తలపై స్మూత్ గా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. అయితే చాలామంది నూనెను కొద్దిగా వేడి చేసి జుట్టుకు అప్లై చేస్తుంటారు. గోరువెచ్చని నూనెతో తలపై మసాజ్ చేస్తే.. జుట్టులోకి సులభంగా ఇమిడిపోతుంది. అలాగే రక్తప్రసరణ మెరగవుతుంది. కానీ నూనెను ఎక్కువ వేడి చేయడం మంచిది కాదు. అదే విధంగా జుట్టుపై బలంగా రుద్దడం కూడా ప్రమాదకరం అని నిపుణులు సూచిస్తున్నారు.

ఎక్కువసేపు ఉంచితే?

జుట్టుకు నూనె రాసిన తర్వాత మరీ ఎక్కువసేపు ఉంచకూడదు. 45 నిమిషాల నుంచి 2 గంటల వరకు ఉంచితే సరిపోతుంది. దానికంటే ఎక్కువసేపు ఉంచితే.. ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలు ఎదురవుతాయని సూచిస్తున్నారు.

ఏ నూనె వాడొచ్చు?

నిపుణుల ప్రకారం జుట్టు రకాన్ని బట్టి నూనెను ఎంచుకోవాలి. పొడి జుట్టుకు కొబ్బరి నూనె వాడొచ్చు. కొబ్బరినూనె జుట్టు లోపలి వరకు చొచ్చుకుపోయే గుణాలను కలిగి ఉంటుంది. అలాగే మందపాటి జుట్టుకు బాదం నూనె, జుట్టు పెరుగుదలకు ఆముదం నూనె వంటివి వాడొచ్చు.

నభా నటేష్ టాలీవుడ్ హీరోయిన్..

టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ సినిమాలతోనే హీరోయిన్ గా అరంగేట్రం చేసిన ఈ ముద్దుగుమ్మ తెలుగులోనే బాగా గుర్తింపు తెచ్చుకుంది. 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది నభా. మొదటి సినిమాలోనే అందం, అభినయం పరంగా మంచి మార్కులు కొట్టేసింది. అదుగో, ఇస్మార్ట్ శంకర్, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో సినిమాలతో మెప్పించింది నభా నటేష్. అయితే తార 202124 ల మధ్య అసలు సినిమాలు చేయలేదీ అందాల తార. ఒక యాక్సిడెంట్ లో గాయపడిన ఈ బ్యూటీ చాలా రోజుల వరకు ఇంటికే పరిమితమైంది. ఇక డార్లింగ్స్ తో రీ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల తార ఇప్పుడు రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధంలో నటిస్తోంది. సినిమాల సంగతి పక్కన పెడితే.. ఇంటర్నేషనల్ వుమెన్స్ డే సందర్భంగా ప్రముఖ మేగజైన్ షీ ఇండియా నభా నటేష్ ను తన కవర్ పేజీగా పబ్లిష్ చేసింది. ఈ కవర్ పేజీ ఫొటోలో బాక్సర్ గా కనిపించింది నభా. ఇప్పుడు అవే ఫొటోలను మరోసారి సోషల్ మీడియాలో షేర్ చేసిందీ అందాల తార. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి.

నైనిక అంటే ఎంత ప్రేమో!

భార్య పేరును పచ్చబొట్టుగా వేయించుకున్నఅల్లు శిరీష్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు, హీరో అల్లు శిరీష్ ఇటీవల తన ప్రేయసి నైనిక రెడ్డితో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టాడు. మార్చి 06న వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు ఇరు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సన్నిహితులతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అల్లు శిరీష్ నైనికల పెళ్లి వేడుకలు పూర్తయినా ఇప్పటికీ వీరి వెడ్డింగ్ ఫొటోస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా అల్లు శిరీష్ తన పెళ్లి వేడుకకు సంబంధించిన మరిన్ని విషయాలు, ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. తన మెహందీ వేడుకలకు సంబంధించిన ఫొటోలను ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన శిరీష్.. ఇవి తన జీవితంలో మర్చిపోలేని క్షణాలని రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్లను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా నైనిక తన చేతులకు గోరింటాకు పెట్టుకుని ఉండగా శిరీష్ ఆమె భుజంపై చేయి వేసి ఉన్న ఫొటో అయితే హైలెట్ అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఫొటోలో అల్లు శిరీష్ తన చేతి పై నయనిక పేరును తెలుగులో మెహందితో డిజైన్ చేయించుకున్నాడు. ఈ ఫోటోని షేర్ చేసిన శిరీష్ నా పెళ్లి వేడుకలో మోస్ట్ ఫేవరెట్ మూమెంట్ అంటూ అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం అల్లు శిరీష్ టాటూకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మీరు ఎప్పుడు ఇలాగే హ్యాపీగా ఉండాలి అంటూ విషెస్ చెబుతున్నారు. ఇక అల్లు శిరీష్ నైనికల ప్రేమ విషయానికి వస్తే.. వీరు సుమారు గత రెండేళ్లుగా ప్రేమలో ఉన్నారట. వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠి బ్యాచిలర్ పార్టీలో మొదటిసారి నైనిక తనకు పరిచయమైందని శిరీష్ చెప్పుకొచ్చాడు. అలా మొదలైన వారి పరిచయం స్నేహంగా మారిందని, ఆ తర్వాత ప్రేమగా చిగురించిందని అల్లు వారబ్బాయి తెలిపాడు.

ప్రభాస్ స్పీడ్‌కి బ్రేకులు లేవుగా ..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉండగా, ఇంకా కొత్త సినిమాలు కూడా లైనప్‌లో చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఫోటో సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది.ఆ ఫోటోలో ప్రభాస్‌తో పాటు మలయాళ యంగ్ దర్శకుడు దిన్జీత్ అయ్యాథన్ కనిపించడం గమనార్హం. సాధారణంగా అభిమానులు ప్రభాస్ లుక్ గురించి మాట్లాడుకుంటున్నప్పటికీ, కొందరు మాత్రం ఆయనతో కలిసి ఉన్న దర్శకుడి గురించి కూడా చర్చిస్తున్నారు. ఇటీవల ప్రేక్షకులను 'ఎకో' అనే సినిమాతో ఆకట్టుకున్న దర్శకుడు దిన్జీత్ అయ్యాథన్. ఆ సినిమా మంచి స్పందన పొందడంతో ఆయనపై ఇండస్ట్రీలో ప్రత్యేక దృష్టి పడింది. ఇప్పుడు అలాంటి దర్శకుడు ప్రభాస్‌ను కలవడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ భేటీ తర్వాత సోషల్ మీడియాలో ఒక క్రేజీ బజ్ మొదలైంది. ప్రభాస్ తన భవిష్యత్ లైనప్‌లో దిన్జీత్ అయ్యాథన్‌తో కూడా ఒక సినిమా చేయనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ కాంబినేషన్ నిజమైతే అభిమానులకు ఇది ఒక ఊహించని సర్‌ప్రైజ్ అవుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరో ఆసక్తికర విషయం కూడా వినిపిస్తోంది. 'సలార్' సినిమాను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ విషయంపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు.

షూటింగ్ పూర్తయ్యి నాలుగు నెలలైనా రెమ్యునరేషన్ ఇవ్వలేదు..

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లు చాలా రకాలుగా ఇబ్బంది పడుతున్నారనే ప్రచారం ఉంది. ముఖ్యంగా క్యాస్టింగ్ కౌచ్ పై ఇప్పటికే చాలా మంది నటీమణులు తమకు ఎదురైన చేదు అనుభవాలను బయట పెట్టారు. ఇప్పుడు కొన్ని నిర్మాణ సంస్థలు హీరోయిన్లో పని చేయించుకుని పారితోషికాలు ఇవ్వడం లేదని తెలుస్తోంది. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ కూడా ఇలానే నిర్మాణ సంస్థ తన రెమ్యునరేషన్ ఇవ్వకుండా చాలా ఇబ్బంది పెడుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. రన్ రాజా రన్ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది సీరత్ కపూర్. ఆ తర్వాత టైగర్, ఒక్క క్షణం, రాజుగారి గది 2, కొలంబస, టచ్ చేసి చూడు, కృష్ణ అండ్ హిజ్ లీలా, మా వింత గాథ వినుమా, భామా కాలాపం 2, మనమే, ఉషా పరిణయం తదితర సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా మెప్పించింది. అయితే తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. షూటింగ్ పూర్తయి నాలుగు నెలలు అవుతున్న తనకు రావాల్సిన పారితోషికం ఇవ్వట్లేదంటూ తన పోస్టులో రాసుకొచ్చింది. 'సినిమా షూటింగ్ పూర్తయ్యి నాలుగు నెలలు గడిచినా సరే సంబంధిత ప్రొడక్షన్ టీమ్ నా రెమ్యునరేషన్ ఇవ్వలేదు. నా కుటుంబంలో అత్యవసర వైద్య పరిస్థితి ఉందని చెప్పినా స్పందించడం లేదు. చాలా ఓపిక, సహనంతో ఎదురుచూస్తున్నా. నా టీమ్‌కి ఇవ్వాల్సిన పారితోషికం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. టీమ్‌కు ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ అయింది. దీన్ని ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించండి. ఇలాంటి విషయాల్లో కాస్త బాధ్యతతో వ్యవహరించండి. లేకపోతే తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని సీరత్ కపూర్ సున్నితంగా వార్నింగ్ ఇచ్చింది. అయితే ఆమెను ఇబ్బంది పెడుతున్న ఆ నిర్మాణ సంస్థ, నిర్మాత పేర్లను కానీ సీరత్ కపూర్ బయటపెట్టలేదు. ప్రస్తుతం ఈ పోస్ట్ టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది.

బ్యాడ్ లక్ భామ..!

స్టార్టింగ్ లో జోరు చూపించిన చాలా మంది భామలు ఇప్పుడు స్పీడ్ తగ్గించేశారు. కొంతమంది పూర్తిగా సినిమాలకు దూరం అయ్యారు. మరికొంతమంది ఇతర భాషలకు కూడా చెక్కేస్తున్నారు. 10,15 సినిమాలు చేసి మాయమైన హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. కొంతమంది పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అయ్యారు. మరికొంతమంది ఫ్లాప్స్ కారణంగా అవకాశాలు తగ్గి మెల్లగా ఆఫర్స్ కోల్పోయినవారు కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా. ? అంత ఈజీ మర్చిపోయే భామ కాదు ఆమె.. తన గ్లామర్ తో గత్తర లేపిన చిన్నది ఆమె..తన అందాలతో ఎంతోమంది హృదయాలను బద్దలు కొట్టింది ఆమె. అంతే కాదు అందాలు ఆరబోయడంలో నూ వెనుకాడదు ఆ హాటీ. ఇండస్ట్రీలో అడుగు పెట్టడమే హాట్ బ్యూటీగా ఎంట్రీ ఇచ్చింది. ఆర్జీవీ ఫెవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆయనతో వరుస సినిమాలు చేసింది. ఆమె మరెవరో కాదు అప్సరరాణి. ఈ ముద్దుగుమ్మ అసలు పేరు అంకేత మహారాణా.. కానీ ఆమె సినిమా ఇండస్ట్రీలో అప్సరా రాణిగా మంచి క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా ఆర్జీవీ తెరకెక్కించిన సినిమాలతో ఈ అమ్మడు విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. 4 లెటర్స్ అనే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, హిందీ భాషల్లో సినిమాలు చేసి ఆకట్టుకుంది. బికినీ సీన్స్ కు ఈ బ్యూటీ కేరాఫ్ అడ్రస్ అనే చెప్పాలి. సినిమాల్లో బోల్డ్ సీన్స్ లో , రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటిస్తుంది ఈ చిన్నది. ఇక ఆ మధ్య ఆర్జీవీ తెరకెక్కించినా డేంజర్ అనే సినిమాలో ఓ రేంజ్ లో అందాలతో రెచ్చిపోయింది అప్సర రాణి. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది సెగలు రేపే ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కానీ సినిమా ఆఫర్స్ మాత్రం అంతగా అందుకోలేకపోతుంది ఈ చిన్నది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**